www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 5 అక్టోబరు 2023

కలెక్టర్‌కు బర్త్‌డే విషెష్ తెలిపిన జెసి

శుభాకాంక్షలు తెలుపుతున్న జెసి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమొక్కను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడూ సంతోషంతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు వ్యక్తిగతంగా, వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.

గ్యాస్ ధర తగ్గింపు

అరశాతం మందికే..!

- ఉజ్వల గ్యాస్ సిలిండర్ ధరలో మరో రూ.వంద సబ్సిడీ ప్రకటించిన కేంద్రం
- ఉమ్మడి జిల్లాలో 8.14 లక్షల గ్యాస్ కనెక్షన్లు
- ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్‌దారులు 3,848 మందే
- మిగిలిన లక్షలాది గ్యాస్ వినియోగదారుల పరిస్థితి ఏమిటని ప్రశ్న
- గ్యాస్ ధర రూ.1100కు పెంచి రూ.200 తగ్గింపు ఎన్నికల జిమ్మిక్కే



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కేంద్రంలోని మోడీ సర్కార్ మరోసారి ఎన్నికల జిమ్మిక్కులకు దిగింది. గడిచిన తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో అందనంత ఎత్తుకి వంటగ్యాస్ సిలిండర్ ధరను పెంచి.. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రూ.వంద, రూ.200 తగ్గిస్తూ జనాన్ని మరోసారి మాయ చేసేందుకు పూనుకుంది. వంటగ్యాస్ ధర తగ్గింపుపై మోడీ సర్కార్ విన్యాసాలు చూస్తే ఇవంతా ఎన్నికల జిమ్మిక్కులని అర్థమవుతోంది. ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌దారులకు గతంలో రూ.200 సబ్సిడీ ప్రకటించిన కేంద్రం, బుధవారం కేంద్ర కేబినెట్‌లో మరో రూ.వంద తగ్గించి సిలిండర్‌కు రూ.300 సబ్సిడీ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన రూ.వంద సబ్సిడీ అందుకునే ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల లబ్ధిదారుల సంఖ్య చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 12,90,004 వంటగ్యాస్ కనెక్షన్లు ఉండగా వీటిలో జనరల్ కనెక్షన్లు 8,14,847 ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దీపం కనెక్షన్లు 4,40,282, సిఎస్‌ఆర్ కనెక్షన్లు 29,468, ఐదు కిలోల గ్యాస్ కనెక్షన్లు 1,559 ఉన్నాయి. ప్రభుత్వం సబ్సిడీ ప్రకటించిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్నవి కేవలం 3,848 మాత్రమే. ప్రస్తుతం గ్యాస్ వినియోగదారుల్లో ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్న లబ్ధిదారులు నామమాత్రం. అంటే ప్రభుత్వం ప్రకటించిన రూ.వంద తగ్గింపు గ్యాస్ వినియోగదారులందరికీ వర్తించదు. దీంతో జిల్లాలో ఎనిమిది లక్షలకుపైగా గ్యాస్ వినియోగదారులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ వర్తించదు. మోడీ అధికారంలోకొచ్చాక వంటగ్యాస్ సిలిండర్ ధరపై చేసిన మోసం పరిశీలిస్తే విస్తుపోక తప్పదు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చేసరికి 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.450 లోపే ఉంది. మోడీ వచ్చాక ఏడాదిలో నాలుగైదుసార్లు గ్యాస్ సిలిండర్ ధరను పెంచుకుంటూ వచ్చారు. దీంతో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.1130కు చేరింది. వంటగ్యాస్ ధర పెంచడమే కాకుండా వినియోగదారుల ఖాతాల్లో వేసే సబ్సిడీ సొమ్మును సైతం కేంద్రం నిలిపివేసింది. దీంతో జనాలు మోడీ సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024లో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు మోడీ ఎన్నికల జిమ్మిక్కులకు తెర లేపారు. ముందుగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌దారులకు రూ.200 ధర తగ్గిస్తున్నట్లు ప్రకటించి తాజాగా మరో రూ.వంద తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. కొద్దిరోజుల క్రితం జనరల్ వంట గ్యాస్ కనెక్షన్‌దారులకు రూ.200 తగ్గించారు. ఇక్కడ అసలు విషయం ఏమిటంటే రూ.1100కుపైగా గ్యాస్ సిలిండర్ ధర పెంచి రూ.200 తగ్గించి జనాలకు ఏదో మేలు చేస్తున్నట్లు కేంద్రంలోని మోడీ సర్కార్ గొప్పలు చెబుతుండటం విస్మయం కల్గిస్తోంది. ఇటీవల తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు పరిస్థితీ ఇదేవిధంగా ఉంది. బిల్లు ఇప్పుడు ఆమోదం పొందితే అమలు మాత్రం 2029 తర్వాతే అని చెప్పారు. అంటే వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందడానికే మోడీ సర్కార్ ఇలాంటి జిమ్మిక్కులు చేస్తుందని స్పష్టమవుతోంది. వంటగ్యాస్ వినియోగదారులు మాత్రం మోడీ సర్కార్ మోసాన్ని ఇప్పటికే గ్రహించారు.

మునగలో ఔషధ గుణాలు బోలెడు

అంగన్వాడీలు, పాఠశాలల్లో 4 వేల మునగ చెట్లు - కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

మొక్క నాటుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో నాలుగు వేల మునగ మొక్కలను నాటుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం బుట్టాయగూడెంలోని అంగన్వాడీ కేంద్రంలో మునగ మొక్కలను కలెక్టర్ నాటి జిల్లాలో నాలుగు వేల మునగ చెట్లు పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగ చెట్టులోని ప్రతి భాగం ఉపయోగపడుతుందని శాస్త్రీయంగా విశ్లేషించారన్నారు. మునగలో విటమిన్ సి, మాంసకృతులు, ఐరన్, పొటాషియం అధికంగా ఉంటాయన్నారు. మునగ ఆకులు రక్తహీనతను నివారించడంతోపాటు ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. ఈ మొక్కలను పాఠశాలల్లో పెంచి సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మునగాకుల వినియోగంతో అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, మహిళలు, పిల్లలు, తమ పాఠశాలల్లోని విద్యార్థులకు రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని తొలగించొచ్చన్నారు. మునగ చెట్టుకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నాటాలని నిర్ణయించామన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

బుట్టాయగూడెం-5 అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సందర్శించారు. అక్కడున్న గర్భిణి కోసూరి స్వప్న ఆరోగ్యం గురించి వాకబు చేశారు. రక్తహీనత గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు సంబంధించిన బట్టలు, బ్యాగ్స్, బ్యాడ్జీలను అందజేశారు. కలెక్టర్ వెంట ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, డిఎంహెచ్ఒ డాక్టర్ శర్మిష్ట, ఐసిడిఎస్ పీడీ విజయలక్ష్మి, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిఇఒ శ్యామ్‌సుందర్, తహశీల్దార్ ఎస్ఎస్.శాంతి, ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

జూనియర్ కళాశాల సందర్శన

బుట్టాయగూడెం జూనియర్ కళాశాలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులను కలిసి రక్తహీనత, పౌష్టికాహార లోపం గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల హాస్టల్‌లో మరో 150 మందికి అదనపు వసతికి డార్మెటరీ నిర్మాణానికి అనుమతి మంజూరు చేశారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజను ఆదేశించారు. అక్కడే స్కిల్ డెవలప్‌మెంట్ తరగతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను శిక్షణ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎస్ వర్డ్, ఎక్సెల్ క్యాలిక్యులేట్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో అవగాహన పొందాలన్నారు. ఎంఎస్ ఆఫీసు ఎక్కడికి వెళ్లినా ఉపయోగపడుతుందని తెలుపుతూ తాను ఇంటర్ చదువుతున్న సమయంలో ఎంఎస్ ఆఫీసు నేర్చుకున్నానని, అది ఇప్పటికీ కూడా తనకెంతో ఉపయోగపడుతుందని అన్నారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ శ్రీపూజ, ఆర్‌డిఒ ఝాన్సీరాణి, డిఇఒ శ్యామ్ సుందర్, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, తహశీల్దార్ ఎస్ఎస్.శాంతి, ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

నిరాహారదీక్షలో డాక్ సేవక్‌లు

డాక్ సేవక్‌ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - నూజివీడు

గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు ఎన్ఆర్.హనుమానులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పెద్ద పోస్టాఫీసు ఎదురుగా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో తమ 15 డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఒక్కరోజు నిరాహార దీక్ష బుధవారం చేపట్టారు. అనంతరం డిమాండ్ల కరపత్రం పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా హనుమానులు మాట్లాడుతూ ప్రధాని మోడీ పరిపాలనలో ఉద్యోగ, కార్మికుల పరిస్థితి అధ్వానంగా తయారైందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నారని విమర్శించారు.

గాయపడిన డ్రైవర్

బస్సు డ్రైవర్‌పై వ్యక్తి దాడి

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఆర్‌టిసి బస్సు డ్రైవర్‌పై వ్యక్తి దాడి చేసిన సంఘటన బుధవారం రాత్రి మండలంలోని సింగరాయపాలెం సెంటర్‌లో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. భీమవరం డిపోనకు చెందిన బస్సు భీమవరం నుంచి విజయవాడ వెళ్తోంది. ఈ క్రమంలో బస్సు మండలంలోని సింగరాయపాలెం సెంటర్‌కు చేరుకునే సరికి గుడివాడ నుంచి కలిదిండి ఇంటి సామగ్రి లోడుతో వెళ న్న ఆటోను డ్రైవర్ కోరుకొల్లు రోడ్డు మధ్యలో ఆపాడు. దీంతో బస్సు డ్రైవర్ సురేష్ ఆటో బస్సుకు అడ్డుగా ఉంది, ఆటోను పక్కకు పెట్టండని అడిగాడు. దీంతో ఆటో డ్రైవర్‌కు, బస్సు డ్రైవర్‌కు మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఆటోడ్రైవర్ పక్కన కూర్చుని ఉన్న గుడివాడకు చెందిన బోయిన సుబ్బు బస్సు డ్రైవర్ సురేష్ తలపై బలంగా కొట్టడంతో రక్త గాయమైంది. దీంతో డ్రైవర్ స్పృహ కోల్పోయి కింద పడిపోయాడు. వెంటనే స్పందించిన స్థానికులు డ్రైవర్‌కు ప్రథమ చికిత్స చేయించి అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో కోరుకొల్లు రోడ్డులో ట్రాఫిక్ నిలిచిపోవడంతో సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బస్సును వేరే డ్రైవర్‌తో ముదినేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తపాలా శాఖ పథకాలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - ముదినేపల్లి

భారత తపాల శాఖ ఆధ్వర్యంలో ముదినేపల్లి పోస్టల్ సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించారు. తపాల కార్యాలయం గురజ రోడ్డు వరకూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా జీవిత బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో తపాలశాఖ అధికారులు కర్ణప్రసాద్, ఆంజనేయులు, దుర్గప్రసాద్, తపాలశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు,టిడిపి నేతలు

ప్రజాశక్తి - చాట్రాయి

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ గంధం నరేంద్రకు నివాళులర్పిస్తూ చాట్రాయి సెంటర్లో తెలుగు యువత, చాట్రాయి పోలీస్ సిబ్బంది కలిసి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ గజపతిరావు మాట్లాడుతూ 1918 బ్యాచ్‌కి సంబంధించిన నరేంద్ర విధి నిర్వహణలో చాలా బాధ్యతగా వ్యవహరించేవారని, తనకు మొదటి పోస్టింగ్ చాట్రాయిలో వచ్చిందని, ఇక్కడ ప్రజలతో కలిసి మెలిసి ఉండేవారన్నారు. కరోనా సమయంలో కూడా చాట్రాయి ప్రజలకు చక్కని సేవలందించారని కొనియాడారు. ఇటీవల ఆగిరిపల్లికి బదిలీ అయ్యారని తెలిపారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఓ వ్యక్తి దాడిచేయడంతో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి, ఎస్ఐ స్వామి, మాజీ ఎంపిపి కందుల కృష్ణ, పలగాని లక్ష్మీనారాయణ, మురళీకృష్ణ, యువకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌చే అక్షజ ప్రారంభం

జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, టి.నర్సాపురం మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా పౌష్టికాహారం పంపిణీ

పౌష్టికాహార కిట్లు అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మాతా, శిశుమరణాల నివారణ లక్ష్యంగా గర్భిణుల్లో రక్తహీనతను నివారించేందుకు అక్షజ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏలూరు సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల, మార్పు సేవా సంస్థల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా, శిశు మరణాల నివారణే లక్ష్యంగా గర్భిణులలో రక్తహీనతను నివారించేందుకు ఆరు నెలలపాటు పౌష్టికాహార కిట్లను అందిస్తామన్నారు. ఈ నేపథ్యంలో మహిళా శిశుసంక్షేమశాఖలో జాయింట్ డైరెక్టర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ఆర్.సూయిజ్, ఏలూరు సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ నేతృత్వంలో ప్రోటీన్ కలిగిన పొడి, మునగాకులతో తయారుచేసిన లడ్డూలతో కూడిన న్యూట్రిషన్ ప్యాకెట్లను పైలెట్ ప్రాజెక్ట్‌గా గిరిజన మండలాలైన జీలుగుమిల్లి, టి. నర్సాపురం, బుట్టాయగూడెంల్లో గర్భిణులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే జిల్లావ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. విజయవాడ మరికొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ట్రయల్‌రన్‌గా నిర్వహించారని, అక్కడ మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గర్భిణుల్లో రక్తహీనత మూలంగా ప్రసవ సమయంలో ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ప్రతిరోజూ వీటిని ఆయా మహిళలు తీసుకుంటున్నదీ, లేనిదీ స్థానిక ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పర్యవేక్షిస్తారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ పోషణ, గోరుముద్ద, టేక్ హోం రేషన్ కార్యక్రమాల ద్వారా పోషకాహారాన్ని అందిస్తున్నారన్నారు. పిల్లలకు రాగి, చిక్కీలు, గర్భిణులకు పోషకాహార కిట్లను అందిస్తున్నారని, వాటిని సంబంధిత వ్యక్తులే వినియోగించాలే తప్ప ఇతరంగా వినియోగించకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు అక్షజ పౌష్టికాహార కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ శ్రీపూజ, మార్పు సేవా సంస్థ ప్రతినిధి ఆర్.సూయిజ్, సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ, ఐసిడిఎస్ పీడీ విజయలక్ష్మి, ఆర్‌డిఒ ఝాన్సీరాణి, డిఇఒ శ్యామ్‌సుందర్, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్.శర్మిష్ట, తహశీల్దారు ఎస్ఎస్.శాంతి, ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జనసేన సభాస్థలి పరిశీలన

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలో గురువారం సాయంత్రం నిర్వహించనున్న జనసేనాని పవన్‌కల్యాణ్ బహిరంగ సభ స్థలాన్ని బుధవారం సాయంత్రం ఏలూరు డిఎస్‌పి శ్రీనివాసులు పరిశీలించారు. సభ జరిగే ప్రాంతాన్ని ఆయన పోలీసు అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులకు పలు సూచనలు చేశారు. సభ జరిగే ప్రాంతంలోని దుకాణాలను, భవనాలను పరిశీలించారు. పవన్ బహిరంగ సభ సందర్భంగా ఎలువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసులు సభాప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. గురువారం దుకాణాలు తెరవరాదంటూ దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం డిఎస్‌పి మండలంలో పవన్ పర్యటించే గ్రామాలను జనసేన నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట కైకలూరు టౌన్ సిఐ రఘు, రూరల్ సిఐ కృష్ణకుమార్, ముదినేపల్లి ఎస్ఐ వెంకటకుమార్ జనసేన నాయకులు బివి.రావు, పోకల కృష్ణ, వీరంకి వెంకయ్య, భరత్, నానాజీ ఉన్నారు. సభ జరిగే ప్రాంతం గురజ రోడ్డు కావడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నాల్గో విడత వారాహి యాత్ర ముదినేపల్లిలో జరిగే బహిరంగ సభతో ముగియనుంది. మండలంలోని కొత్తపల్లి నుంచి పవన్ వారాహి యాత్ర ప్రారంభమై ఉప్పరగూడెం, సింగరాయపాలెం మీదుగా ముదినేపల్లి చేరనుంది.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

సమస్యల సత్వర పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం'

155 అర్జీలు రాక : కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం మరింతగా దోహద పడుతుందని కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన 'బుట్టాయగూడెం మండల జగనన్నకు చెబుదాం ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తం 155 అర్జీలు అందాయన్నారు. ప్రజా సమస్యలను పారదర్శకంగా నిర్దేశించిన గడువు లోగా నాణ్యతతో సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు. మండలస్థాయిలో అందిన అర్జీల పరిష్కార తీరును సంబంధిత శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షించి వాటిని సత్వరం పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ దరఖాస్తుల్లో పరిష్కారం పెండింగు ఉండకూడదని, అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ శ్రీపూజ, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, ఆర్‌డిఒ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

అర్జీల్లో కొన్ని

బుట్టాయగూడెం మండలం అలివేరు పంచాయతీ చింతకొండకు చెందిన రాజ్‌సతీష్‌కుమార్ అర్జీ ఇస్తూ గురుగుమిల్లి నుండి చింతకొండ వరకు సీసీడీపీ నిధుల నుండి బిటి రోడ్డు నిర్మాణానికి ఐటిడిఎ అనుమతించిందని, అయితే మూడు నెలలు గడిచినా ఇంతవరకు ఫారెస్ట్ అధికారులు రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదని అన్నారు. బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం రావాలన్నా ఈ రోడ్డు మార్గమే ఉందని, 108, 104 వాహనాలు వెళ్లడానికి కూడా రోడ్డు సరిగా లేదని, వెంటనే సంబంధిత అనుమతి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నిమ్మలగూడెం పంచాయతీ పాలకుంట గ్రామానికి చెందిన సరియం వెంకటేశ్వరరావు అర్జీనిస్తూ పోగొండ జలాశయానికి తమ భూమిని తీసుకున్నారని, అందుకు సంబంధించిన భూనష్టపరిహారం ప్రభుత్వం నుండి ఇప్పించాలని కోరారు. రెడ్డిగణపవరానికి చెందిన శివుడు సత్యనారాయణ అర్జీనిస్తూ భూమి హక్కుదారులమైన తమను సాగు చేయనీయకుండా కొంతమంది వ్యక్తులు తమపై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

25 గ్రామాల్లో 5972 ఓపి నమోదు

కొనసాగిన ఆరోగ్య సురక్ష క్యాంపులు

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్షలో బుధవారం 25 గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరాల్లో 5,972 ఓపి నమోదైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ట తెలిపారు. వీరిలో మహిళలు 3,385 మంది కాగా 2587 మంది పురుషులున్నారు. ఆరోగ్య పరీక్షల అనంతరం 116 మందికి మెరుగైన వైద్యం కోసం ఆయా ఆసుపత్రులకు రిఫర్ చేశామన్నారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 5972 మందికి ఉచితంగా మందులు అందించామన్నారు.

ముసునూరు: పేద, మధ్యతరగతి,ఉన్నతవర్గం అనే తేడా లేకుండా అందరికీ మెరుగైన వైద్యసేవలందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని సర్పంచి తల్లిబోయిన రాధిక సత్యనారాయణ, ఎంపిటిసి తోట రమాదేవిమురళీ అన్నారు. మండలంలోని చెక్కపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపిడిఒ జి.రాణీ, ఎంపిపి రాపర్ల కృష్ణకుమారి ఆధ్యక్షతన బుధవారం నిర్వహించారు. వైద్యులు ఎం.కిరణ్‌కుమార్, కరీముల్లా, జి.ప్రతాప్ గ్రామస్తులకు వైద్యసేవలందించి, మందులిచ్చారు. ఎక్స్‌రే, ఇసిజి, ఇతర పలు సేవలను వారు పరిశీలించారు.

జీలుగుమిల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కె.పోచమ్మ అన్నారు. బుధవారం మండలంలోని తాటియాకులగూడెం పంచాయతీలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందని, ప్రజల వద్దకే వైద్య శిబిరాలను తీసుకెళ్తుందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో భాగంగా మొత్తం పలువురికి టోకెన్‌లు ఇచ్చామని తెలిపారు. వారితో పాటు శిబిరానికి మొత్తం 263 మంది వచ్చినట్లు వారికి కూడా పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుందర్ సింగ్, ఎఒ గంగాధర్, ఇఒపిఆర్‌డి మధుచరణ్, సర్పంచి వనమా రాంబాబు, స్పెషలిస్ట్ వైద్యులు నాగ దేవి, గాయత్రి, సిహెచ్ఒ శ్రీనివాసరాజు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని తహశీల్దార్ డివిఎస్.ఎల్లారావు, ఎంపిడిఒ విజయ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఈ వైద్యసేవలు పొందారు.

ముదినేపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలందిస్తున్నామని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అల్లూరులో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జగనన్న రాష్ట్రంలోని పేదలకు ఉచిత వైద్య సేవలందిచేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి రాధా, ఎంపిడిఒ మల్లీశ్వరి, గ్రామ సర్పంచి శీలం రామకృష్ణ, ఎంపిటిసి రెడ్డి సతీష్, వైసిపి నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : ఆరోగ్య సురక్షలో 1500 మంది వైద్య పరీక్షలు పొందారని మున్సిపల్ కమిషనర్ పి.భవాని ప్రసాద్ తెలిపారు. బుధవారం పురపాలక సంఘం హరిజన పేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్1, 6 సచివాలయాల పరిధి, సెయింట్ జాన్సన్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని చింతలపూడి ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలిజా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆదర్శవంతమైన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ క్రమంలో 2218 మందికి టోకెన్‌లు ఇచ్చామన్నారు. మెట్టప్రాంతం నుండి మెరుగైన వైద్యం కోసం ఏలూరు, విజయవాడ, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో కూడా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందొచ్చన్నారు. సుమారు మూడువేల రకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తగిన వైద్యం అందించేందుకు సిఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవిరత్నం, ఎంపిపి కొదమ జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జీ, స్థానిక కౌన్సిలర్లు, వైద్య ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరంలో..

పోలవరం: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరంలాంటిదని ఇటుకలకోట సర్పంచి సున్నం చంద్రమ్మ, ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఇటుకలకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ముఖ్యమంత్రి జగన్ ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకగా చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.శ్రీను, మండల డిప్యూటీ తహశీల్దార్ ప్రసాదరావు, వైసిపి మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ, వైసిపి నాయకులు, మాజీ ఎంపిటిసి సున్నం గంగాజలం, వైద్య అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ఎఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

రోడ్లు ఊడుస్తున్న కార్మికులు

ద్వారకాతిరుమలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమలలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు, చినవెంకన్న ఆలయ సిబ్బంది బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లు, ముఖ్యమైన కూడళ్లు, డ్రెయిన్లు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అన్ని రంగాల్లోనూ రాణించేలా శిక్షణ

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

ట్రిపుల్ ఐటి విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అన్ని రంగాల్లో పోటీపడి విజయం సాధించేలా వారికి ఉత్తమ శిక్షణ అందిస్తున్నట్లు ఆర్‌జీయుకెటి ఛాన్సలర్ ఆచార్య కె.సి.రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్కిల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇంటర్వ్యూలను ఎదుర్కొనే రీతిగా విద్యార్థులను తయారు చేస్తున్నట్లు తెలిపారు.

మొక్క నాటుతున్న ఎన్‌సిసి విద్యార్థులు

కైకరంలో వనమహోత్సవం

ప్రజాశక్తి - ఉంగుటూరు

కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వనమహోత్సవంలో భాగంగా ఎన్‌సిసి విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి పుప్పాల గోపీ, మానవత సంస్థ మండల అధ్యక్షులు రవికుమార్, విజిలెన్స్ ఫుడ్ కమిటీ సభ్యులు కోనే సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ రమణరావు

శాశ్వత భూ హక్కును వినియోగించుకోండి

ప్రజాశక్తి - ఉంగుటూరు

జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో శాటిలైట్ ఆధార్ మ్యాప్ ద్వారా హద్దుల నిర్ణయం ఎంతో ఉపయోగకరమని తహశీల్దార్ రమణరావు అన్నారు. ఉంగుటూరు కమ్యూనిటీ హాలులో బుధవారం ఈ పథకం, సర్వేపై రైతులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మండల సర్వేయర్ పి.శ్రీనివాస్, గ్రామ సర్పంచి బండారు సింధు, విఆర్ఒ రవికిరణ్, పంచాయతీ కార్యదర్శి కె.వి.గిరిధర్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఆదర్శప్రాయులు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కీర్తిశేషులు పోలా రామాంజనేయులు అని సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు అన్నారు. పోలా సంస్మరణ సభ ఏలూరు రూరల్ మండలం శనివారపుపేట వీవర్స్ కాలనీలో బుధవారం జరిగింది. రామాంజనేయులు అనంతపురం జిల్లా ధర్మవరంలో చేనేత కార్మిక ఉద్యమాన్ని విజయవంతంగా చేపట్టారన్నారు. సభలో చేనేత కార్మికులు, ఉద్యమ శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వాలంటీరు సేవా దృక్పథం

ప్రజాశక్తి - చాట్రాయి

తీవ్ర అనారోగ్యంతో విజయవాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనార్దన వరం గ్రామానికి చెందిన గుర్రాల ఆగ్నేసుకు సంబంధించిన వితంతు పింఛనును వాలంటీరు ఎంతో బాధ్యతతో ఆసుపత్రికి అందించారు. ఆమెకు 'పెన్షన్ కానుక' పథకం ద్వారా ఆధారం కావడంతో వాలంటీరు విజయవాడ వెళ్లి పింఛను అందించారు. దీంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. వాలంటీరు సేవా దృక్పథానికి పలువురు అభినందనలు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

పోలీసుల అదుపులోకి తీసుకున్న బియ్యం లారీ

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - టి.నరసాపురం

రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న వ్యాన్‌ను సీజ్ చేసి బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి.సురేంద్రకుమార్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం నుండి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో కామవరపుకోట సివిల్ సప్లరుస్ డిటి మొహిద్దీన్‌తో కలిసి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సిద్ధిపేట మండలం ఇందిరానగర్‌కు చెందిన మహ్మద్ జమాలుద్దీన్, అయిత కృష్ణ పిడిఎస్ బియ్యాన్ని ఎలాంటి అనుమతులూ లేకుండా, అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి 20 టన్నుల రేషన్ బియ్యం, లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మోటార్ సైకిల్‌ను టాటా ఏస్ వాహనం ఢీ కొట్టిన ఘటనలో యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన బోర్డర్ చెక్ పోస్ట్ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం గుర్రాల చెరువుకు చెందిన వై.శ్రీను(22) ద్విచక్ర వాహనంపై జీలుగుమిల్లి వైపు వస్తున్నారు. చెక్ పోస్ట్ సమీపంలో ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు గుర్తించి జీలుగుమిల్లి పిహెచ్‌సికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం తెలంగాణలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

జర్నలిస్టుల అరెస్టు అప్రజాస్వామికం

ప్రజాశక్తి - చింతలపూడి

మోడీ సర్కార్ జర్నలిస్టులను అరెస్టు చేయడం మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమేనని సిపిఎం మండల నాయకులు ఆర్‌విఎస్.సత్యనారాయణ అన్నారు. ఈనెల రెండో తేదీన గాంధీ జయంతి నాడు దేశవ్యాప్తంగా సేవ్ జర్నలిజం ప్రధాన అంశంగా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఇచ్చిన పిలుపుపై మండల కేంద్రాల్లో కూడా జర్నలిస్టుల యూనియన్లు సమావేశాలు జరిపి కేంద్ర ప్రభుత్వం మీడియా రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పరిష్కరించకుండా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, వారి ఇతర డిమాండ్లను కూడా పొందుపరుస్తూ డిమాండ్ డే జరిపారని తెలిపారు. కానీ ఈ సమావేశాలు జరిగిన మరుసటి రోజే న్యూస్ క్లిక్ ఎడిటర్‌ను బిజెపి ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని సిపిఎం ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యకుమార్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

రోజాపై బండారు వ్యాఖ్యలకు నిరసన

ప్రజాశక్తి - టి.నరసాపురం

మంత్రి రోజాపై టిడిపి నాయకులు బండారు సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైసిపి మండల నాయకులు భూక్యా వేణుగోపాల్, ధరావత్ రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కృష్ణాపురంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బండారు వ్యాఖ్యలను ఖండించారు. అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం బారతీయ సంప్రదాయమన్నారు. బండారుపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం చేసిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, జరబల రామకృష్ణ, భూక్యా కృష్ణ, హసావత్ వెంకటేశ్వరరావు, బాబూరావు, శ్రీను పాల్గొన్నారు.

నాగేంద్రనాథ్ బంధువులను పరామర్శిస్తున్న పురంధేశ్వరి

యెర్నేని కుటుంబ సభ్యులకు పురంధేశ్వరి పరామర్శ

ప్రజాశక్తి - కలిదిండి

రాష్ట్ర రైతాంగ సమాఖ్య అధ్యక్షులు యెర్నేని నాగేంద్ర నాథ్ మృతి రాష్ట్ర రైతాంగానికి తీరని లోటని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి అన్నారు. మండలంలోని కొండూరు గ్రామంలోని ఆయన నివాసానికి వచ్చిన ఆమె నాగేంద్రనాథ్ భార్య, మాజీమంత్రి యెర్నేని సీతాదేవిని, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రులు కామినేని శ్రీనివాస్, నెట్టెం రఘు రామ్, నాయకులు లావేటి వీర శివాజీ, కేశిరెడ్డి బలరామ్, తాడినాడ బాబు పరామర్శించిన వారిలో ఉన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలులో మొక్క నాటుతున్న ఆర్‌డిఒ

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడమే కాదని, వాటి సంరక్షణ బాధ్యత కూడా కీలకమని ఏలూరు ఆర్‌డిఒ ఎన్‌ఎస్‌కె.ఖాజావలీ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫలాలు అందించే మొక్కలతోపాటు, ఆరోగ్య పరిరక్షణకు, రక్తహీనత నివారణకు వివిధ రూపాల్లో ఉపయోగపడే మునగ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. భీమడోలు హైస్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ మాట్లాడుతూ మునగ మొక్క పెంపకాన్ని కిచెన్ గార్డెన్‌లో ఒక భాగంగా చేసినట్లు తెలిపారు. భీమడోలు హైస్కూల్లో 50 మామిడి మొక్కలను ఆర్‌డిఒ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో విద్యార్థుల భాగస్వామ్యంతో నాటారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ ఒక్కో విద్యార్థికి ఒక్కోమొక్క బాధ్యత అప్పగించారు. ఇదే క్రమంలో వారికి మొక్కల పెంపకం, వాటి పరిరక్షణ ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం నాటిన మామిడి మొక్కల నుంచి వచ్చే కాయలు, మునగ మొక్క పెంపకం ద్వారా వచ్చే ఉత్పత్తుల వల్ల వినియోగం వల్ల ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకంలో సైతం వీటిని వినియోగించుకోవచ్చని, పోషక విలువలు గల ఆహారంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు అందజేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో భీమడోలు జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగా, సర్పంచి పి.సునీత మాన్‌సింగ్, ఎంపిపి కనుమాల రామయ్య, ఎపిడిఒ, తహశీల్దారు, డిప్యూటీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు.

ఆగిరిపల్లి: ప్రతిఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూరవరం గ్రామ సర్పంచి గరికపాటి వీర వెంకటేశ్వరరావు సూచించారు. సూరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మామిడి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ జి.మీనాక్షి, టెక్నికల్ అసిస్టెంట్ గౌస్, ఇసి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాజు, గ్రామ ప్రముఖులు జి.శివ శంకర్ పాల్గొన్నారు.

చింతలపూడి : పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని చింతలపూడి జెడ్‌పిటిసి సభ్యులు ఎం.నిరజాసుధాకర్, ఎంపిపి రాంబాబు అన్నారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రగఢవరంలో 50 మామిడి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ మోహినీ కుమారి, ఎంపిటిసి సాగర్, పంచాయతీ కార్యదర్శి మురళీ, ప్రధానోపాధ్యాయులు విమలాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో బలవర్ధక ఆహారం

ప్రజాశక్తి - ఉంగుటూరు

పిల్లలకు పరీక్షలు చేస్తున్న వైద్యుడు

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహారం, బాలమృతం వంటి ఆహార పదార్థాలతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని ఎంపిడిఒ నందిపాటి ప్రేమాన్విత అన్నారు. గోపాలపురం సచివాలయం పరిధిలోని నల్లమాడు, రామచంద్రపురం, గోపాలపురం, పందిరెడ్డిగూడెం గ్రామస్తులకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా మెడికల్ క్యాంపును బుధవారం రామచంద్రపురం వెల్‌నెస్ సెంటర్‌లో నిర్వహించారు. తొలుత ఈ నాలుగు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 19 మంది చిన్నారులను వైద్యులు పరీక్షించారు. అనారోగ్య సమస్యలు లేవని గుర్తించారు. తొలుత వైద్యశిబిరంలో ముందుగా సర్వేలో గుర్తించిన 225 మందికి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. అందులో ముగ్గురికి కంటి శస్త్రచికిత్స, ఒకరికి గుండె ఆపరేషన్ కోసం రిఫర్ చేశారు. సాయంత్రం వరకూ నిర్వహించిన మెడికల్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లమాడు, యర్రమిల్లిపాడు, గోపాలపురం గ్రామసర్పంచులు గౌతు రాము, తమ్మిన శ్రీనివాసరావు, మద్దిపాటి నవీన్, ఎంపిటిసి సభ్యులు గౌతు శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్, ఎంపిటిసి సభ్యులు డాక్టర్ బాలకృష్ణ, డిప్యూటీ తహశీల్దారు బి.దుర్గాప్రసాద్, చేబ్రోలు పిహెచ్‌సి వైద్యాధికారి కెఎస్.వర్మ, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అంగన్‌వాడీ పౌష్టికాహార స్టాల్స్

రామచంద్రపురం, నల్లమాడు, గోపాలపురం, పందిరెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు తయారు చేసిన పౌష్టికాహారం, బాలమృతం పదార్థాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎంతో కష్టించి పౌష్టికాహారపదార్థాలను స్టాల్స్ రూపంలో తీర్చిదిద్దిన అంగన్‌వాడీ కార్యకర్తలను అధికారులు అభినందించారు. చేబ్రోలు సెక్టారు సూపర్‌వైజర్ శారద, కార్యకర్తలు పి.సుజాత, జాన్సీ, లక్ష్మీకాంతం, సత్యవతి, వెల్‌నెస్ సెంటర్ ఎంపిహెచ్‌సి పెండ్లి పూజిత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

రోడ్లు ఊడ్చి టిడిపి నేతల నిరసన

కొనసాగిన నిరసన దీక్షలు

ప్రజాశక్తి - ముసునూరు

చంద్రబాబు అరెస్టునకు నిరసనగా టిడిపి నాయకులు ముసునూరులో చీపుర్లతో రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ముసునూరు మండపం సెంటర్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారమూ కొనసాగింది. ఈ దీక్షలో గద్దే రఘుబాబు, కొల్లి గంగారామ్, కందుల పిచ్చియ్య, మల్లిబాబు, లక్కపాము కాంతారావు, పర్వతనేని వెంకటేశ్వరరావు, పులిబళ్ల లక్ష్మి సత్యనారాయణ, గార్లపాటి నరసింహారావు, వేంపాటి సత్యనారాయణ, మానురాజు సురేష్, కాటేపల్లి ప్రసాద్, ఎల్లాపురం సత్యనారాయణ, గోపవరం మురళీ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి నేతలు వినూత్న రీతిలో జలదీక్ష చేపట్టారు. టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్థానిక గంగానమ్మ గుడి వద్ద నుండి పాదయాత్ర చేస్తూ ఏలూరు రోడ్‌లో ఉన్న జీడిపిక్కల ఫ్యాక్టరీ, ఎర్ర కాలువ ప్రాజెక్టు ఎడమ కాలువలో జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కోనేటి చంటి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో చంద్ర బాబును కట్టడి చేయడం సాధ్యం కాదన్నారు. త్వరలో చంద్రబాబు నిర్దోషిగా తిరిగి వచ్చి ప్రజా క్షేత్రంలో తిరు గుతారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేకా ఈశ్వరయ్య, చిట్టిబోయిన రామలింగేశ్వరావు, పరిమి సత్తిపండు, కొండ్రెడ్డి కిషోర్, చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్, రాజాన సత్యనారాయణ, కంపా రాజేంద్ర, గెడా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో..

ముసునూరు మండలంలో..

ముసునూరు : చంద్రబాబు అరెస్టుతో సిఎం జగన్ ఓటమి ఖాయమైందని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని కాట్రేనిపాడులో కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దరబోయిన, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, సర్పంచి గద్దల సుహాసిని, టిడిపి నాయకులు గద్దల మోహన్‌రావు, గూడపాటి అజయ్, ఎంపిటిసి సూర్యదేవర నాగమంజుల శ్రీనివాసరావు, రాపర్ల ప్రతాప్, రాపర్ల బాలకృష్ణ, పర్వతనేని వెంకటేశ్వరరావు, సొంగా ఇస్సాక్, పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటికి అల్లాడుతున్నాం.. పట్టించుకోండి..!

మండవల్లిలో దెబ్బతిన్న పైపులైన్ - స్పందించని అధికారులు - నిలదీసిన గ్రామస్తులు

ప్రజాశక్తి - మండవల్లి

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వంతో ప్రజలు తాగునీటికి సతమతమవుతున్నారు. 'పైపులైను దెబ్బతిని ఐదు రోజులైంది. అప్పటి నుండి కుళాయిల ద్వారా తాగునీరు రాక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.. అంటూ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్‌కు సమాచారం అందించినప్పటికీ పంచాయతీకి తమకు డీలింగ్ ఉందని పంచాయతీ వారే చేయాలని తామేం చేయలేమని చెప్పడం మరిన్ని విమర్శలకు తావిస్తోంది. దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం అంటే ఇదేనా అంటూ ప్రజలు పంచాయతీ సర్పంచిని, అధికారులను ప్రశ్నించిన ఘటన మండల కేంద్రమైన మండవల్లిలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండవల్లిలో డ్రెయినేజీ నిర్మించే క్రమంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పైప్ లైన్లను ధ్వంసం చేస్తున్నాడు. దీంతో స్వచ్ఛమైన తాగునీరు మురుగునీరు పాలవడంతో పాటు ప్రజలకు సురక్షిత నీరు అందని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే కైకలూరు సందు వద్ద డ్రెయినేజీ నిర్మించే క్రమంలో పైపులను ధ్వంసం చేశారు. దీంతో ఐదు రోజుల నుండి గ్రామానికి తాగునీరు అందడం లేదు. సర్పంచికి, పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించినప్పటికీ ఎవరూ స్పందించలేదని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. దీంతో ఏం చేయాలో తెలియక కాంట్రాక్టర్‌కు చెందిన ప్రాజెక్టు మేనేజర్‌కు సమాచారం తామేం చేయలేము అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఏం చేయాలో తెలియక ఇఒపిఆర్‌డి ఆనంద్‌బాబుకు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామకృష్ణకు సమాచారం అందించారు. బుధవారం సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిస్థితిని పరిశీలించారు.

పైపులైను వద్ద చేపడుతున్న డ్రెయినేజీ నిర్మాణం

త్వరితగతిన పైపులైను పునరుద్ధరించి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ప్రాజెక్టు మేనేజర్‌ను ఆదేశించారు. దీంతో పైపులైను వద్దకు చేరుకున్న ప్రాజెక్ట్ మేనేజర్‌పై మహిళలు ధ్వజమెత్తారు. నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తమ తప్పేమీ లేదని పంచాయతీ సర్పంచితో డీల్ కుదుర్చుకున్నామని మరమ్మతులు వాళ్లే చేయాల్సి ఉందని ఐదు రోజుల నుండి సర్పంచికి కార్యదర్శి ఫోన్ చేసినా ఎవరు స్పందించడం లేదని, దీంతో ఆలస్యమైందని అధికారుల ముందే సమాధానం ఇవ్వడంతో ప్రజలు ఒక్కసారిగా ప్రాజెక్టు మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుల తరబడి నీళ్ల రాకపోతే ప్రజలు ఎలా బతకాలని ప్రశ్నించారు. గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా డ్రెయినేజీ పనులు చేపడతామని అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుని తాగునీటి కష్టాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎఐఎస్ఎ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం అనిల్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు అవకాశం లేక కూలీలుగా మారుతున్నారని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

9 నుండి కావూరిలో కంప్యూటర్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

స్థానిక వసంతమహల్ సెంటర్‌లోని కావూరి ఫౌండేషన్‌లో ఈ నెల తొమ్మిదో తేదీ నుండి టైపు, కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ పిఆర్ఒ పులి శ్రీరాములు తెలిపారు. ఈ నెల ఐదో నుండి ఆఫీసు వద్ద దరఖాస్తులు అందచేస్తారని, పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి టైపు, డిసిఎ, డిటిపిలోనూ, ఇంటర్ కామర్స్ ఉత్తీర్ణులైన వారికి టాలీ, బ్యాంకింగ్, జిఎస్‌టిలోనూ శిక్షణ ఇస్తారని తెలిపారు. ఏలూరు నగరం, పరిసర గ్రామాలకు చెందిన 35 ఏళ్లలోపు యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వాలీబాల్ కిట్లు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

యువతకు వాలీబాల్ కిట్లు అందజేత

ప్రజాశక్తి - పోలవరం

టిబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెల్లం బాలరాజు ఆదేశాల మేరకు ప్రగడపల్లి గ్రామ యువతకు బుధవారం వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం వైసిపి యువ నాయకులు పొడుం శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుం డాలని, క్రీడలు ఎంతో ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ మాదేపల్లి సాయి రామకృష్ణ, వెంకట గణేష్ పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

విజయ దుర్గ ప్రథమ శరన్నవరాత్రి ఉత్సవాలు జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఈమని శశికుమార్ శర్మ కోరారు. బుధవారం ఆలయ అర్చకులు సుదర్శనం వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో విజయదుర్గ ప్రథమ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీ నుండి 23వ తేదీ వరకూ శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు పరిసర ప్రాంత ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత కమిటీ ప్రధాన కార్యదర్శి మాడ రామ్మోహన్‌రావు, జాయింట్ సెక్రటరీ రామిశెట్టి శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుడిమెట్ల యుగంధర్, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఉదయ్ కుమార్ మహిళా కమిటీ అధ్యక్షులు మానేపల్లి రోహిణి, కర్పూరం తుకారం పాల్గొన్నారు.

KANAKADURGA
FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచీలు: ఏలూరురోడ్డు, లక్ష్మీథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట, కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకన్నప్లాజా, కమ్మల వెంకన్న సెంటర్, నిడదవోలు
-1st ఫ్లోర్, కన్నాపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్‌ఆర్‌పేట, ఏలూరు.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
- గ్రౌండ్‌ఫ్లోర్, ద్వారకాతిరుమల, ఏలూరు జిల్లా.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2023 ఉ. 10-00 గం.లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1139.10 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు: డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు బోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
ELURU AREA CELL NO- 8074656196

పాస్‌పోర్టు పడిపోయినది

దొంగ వెంకట బాలకృష్ణ, తండ్రి: భాస్కరరావు అను నేను కాకిలేరు గ్రామ కాపురస్తుడైన నేను నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. ఇంటి నుండి కాకిలేరు జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా నాయొక్క పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెంబర్: L9733946 గల పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్: దొంగ వెంకట బాలకృష్ణ
తండ్రి: భాస్కరరావు
డోర్ నెంబర్: 3-8, రామాలయం వీధి,
కాకిలేరు, ఇరగవరం మండలం,
ప॥గో॥జిల్లా, పిన్: 534320
సెల్: 9949566354

పాస్‌పోర్టు పడిపోయినది

గొలుగూరి హరి భామిరెడ్డి, తండ్రి: సత్యనారాయణరెడ్డి అను నేను నాయొక్క పాస్‌పోర్టు పడిపోయినది. ఆలమూరు నుండి మార్టేరు వెళుతుండగా నా యొక్క పాస్‌పోర్టు మార్గ మధ్యంలో పడిపోయినది. పాస్‌పోర్టు నెంబర్: J5120610 గల పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్: గొలుగూరి హరి భామిరెడ్డి
తండ్రి: సత్యనారాయణరెడ్డి
డోర్ నెంబర్: 1-166, ఆలమూరు
పెనుమంట్ర మండలం, ప॥గో॥జిల్లా
పిన్: 534126, సెల్: 9441959739